క్లుప్తంగా

'మిషన్ భగీరథ' ఇంటింటి సర్వే ప్రారంభం



తిమ్మాపురంలో సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి

అర్వపల్లి: మిషన్ భగీరథ పథకంపై సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఇంటింటి సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా... లేవా అనే విషయాన్ని తెలుసుకొని యాప్‌లో నమోదు చేశారు. అలాగే అందుబాటులో ఉన్న కుటుంబ సభ్యుల ఫొటోలు తీసుకొని పూర్తి వివరాలను యాప్‌లలో అక్కడికక్కడే నమోదు చేస్తున్నామని ఎంపీడీఓ సందీప్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

పది జీపీఏ సాధించిన విద్యార్థినులకు సన్మానం



విద్యార్థినులను సన్మానిస్తున్న వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు

అర్వపల్లి: అర్వపల్లిలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో టెన్త్ ఫలితాల్లో పది జీపీఏ సాధించిన చెన్నబోయిన పల్లవి, మేకల మహేశ్వరిలను, వారి తల్లిదండ్రులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సీహెచ్.నర్సయ్యలను సోమవారం హైదరాబాద్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నర్సయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి ఏటా టెన్త్‌లో వందకు వంద శాతం ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయుల సహకారంతో నాణ్యమైన విద్య బోధిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆర్థికసాయం అందజేత



నగదు ఇస్తున్న మేక్ ఏ ఫౌండేషన్ సభ్యులు

నాగారం: నాగారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు చిప్పలపల్లి సుధాకర్ (డప్పు సుధాకర్) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మేక్ ఏ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర సుధాకర్ సోమవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5,000ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేక్‌ఏ ఫౌండేషన్ అధ్యక్షుడు ముత్యాల మహేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

13న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న అర్వపల్లిలోని కార్యాలయంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్ అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ సందీప్‌కుమార్ తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.


గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ కోరారు.సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఓ వికాస్‌పాటిల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్, ఏపీఎం మైసయ్య పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

చివ్వెంల(సూర్యాపేట) : ప్రజలు గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నుంచి పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాం రెడీ

- పెన్‌పహాడ్ మండలంలో 2,544మంది విద్యార్థులు
- మహిళా సంఘాలకు కుట్టుపని అప్పగింత
- 12వ తేదీ వరకు పాఠశాలలకు చేరవేత
- తొలిరోజే విద్యార్థులకు అందజేయాలని నిర్ణయం



కుట్టు పనులను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)

పెన్‌పహాడ్ : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగా సర్కార్ బడుల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు యూనిఫాంను అందించేందుకు ముందుకు వచ్చింది. అందులో భాగంగానే విద్యార్థులకు పాఠశాలలు పునః ప్రారంభమైన రోజే వారికి నూతన యూనిఫాం అందించేందుకు ప్రణాళిక రూపొందించింది. దీంతో ఈ ఏడాది నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలకు దుస్తులు కుట్టి అందించే బాధ్యతను అప్పగించింది. గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ యూనిఫాంల సమస్య తీవ్రంగా ఉండేది. కాంట్రాక్టర్లకు కుట్టు పనిని అప్పగించడంతో పాఠశాలలు ప్రారంభమై నెలలు గడిచినా పూర్తి స్థాయిలో విద్యార్థులకు సరిపడా యూనిఫాంలు అందించక పోయేవారు కొలతల్లో హెచ్చు తగ్గులు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ నుంచి వస్త్రం కొనుగోలు చేసి మహిళా సంఘాల సభ్యులకు అప్పగించారు. ఫిబ్రవరిలోనే వీఓఏలు, ప్రధానోపాధ్యాయుల చొరవతో విద్యార్థుల కొలతలను సేకరించారు.

తొలివిడతలో ఒక్కో యూనిఫాం

మండలంలోని జిల్లా పరిషత్ 8, ప్రాథమిక 40, ప్రాథమికోన్నత 4, కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలు ఉన్నాయి. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పొట్లపహాడ్, లింగాల గ్రామాల్లో గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 26మంది సభ్యులు 2,544 మంది విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు కుడుతున్నారు. ఇందులో బాలికలు 1,420 , బాలురు 1,124 మంది ఉన్నారు. చిన్న చిన్న పనులు మిగిలాయి. వాటిని సైతం పూర్తి చేసి 12వ తేదీ నాటికి పాఠశాలలకు కుట్టిన దుస్తులు అందజేయనున్నారు. కుట్టు పనులను విద్యాశాఖ, ఐకేపీ అధికారులు, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా ఎప్పటికప్పుడు పర్యావేక్షిస్తున్నారు. పాఠశాలల పునః ప్రారంభం రోజే విద్యార్థులకు తొలివిడతలో ఒక్కో యూనిఫాం అందజేయనున్నారు.

నిరంతరం పని ఉండేలా చూడాలి

స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫాం కుట్టడంతో ఉపాధి పొందుతున్నాం. ప్రభుత్వ పరంగా దుస్తులు కుట్టే పనిని మాకు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. జత కుట్టుకు రూ.75 ఇస్తున్నారు. నిరంతరం పని ఉండేలా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలి.

– మణెమ్మ మహిళా సంఘం సభ్యురాలు, లింగాల

తొలిరోజే అందజేస్తాం



మండలంలోని 54 పాఠశాలలకు చెందిన 2,544మంది విద్యార్థులకు దుస్తులు కుట్టాల్సి ఉండగా ఇప్పటికే సిద్ధం చేశారు. చిన్నచిన్న పనులు మిగిలి ఉన్నాయి. వాటిని పూర్తి చేసి 12వ తేదీన ఎంఈఓకు అప్పగిస్తాం. 26మంది సభ్యులు దుస్తులు కుట్టారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు తొలి రోజు (ఈ నెల 12న) అందేలా చర్యలు చేపడుతున్నాం. మహిళలు ఆర్థికంగా ఎదగడానికే ప్రభుత్వం మహిళా సంఘాలకు అప్పగించింది.

– అజయ్‌నాయక్ ఏపీఎం

ఫీల్డ్ అసిస్టెంట్‌పై చర్య తీసుకోవాలని వినతి



కలెక్టరేట్‌లో ఆందోళన చేస్తున్న చందుపట్ల గ్రామస్తులు

భానుపురి (సూర్యాపేట) : చివ్వెంల మండలం బండమీది చందుపట్ల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవి అవినీతి అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ చేయాలని కోరుతూ గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు సోమవారం పలువురు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లని వారికి హాజరు వేసి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ సంవత్సరం ఏప్రిల్, మే నెలలో పనిచేసిన వారికి ఇప్పటి వరకు డబ్బులు చెల్లించడం లేదని, పనిచేసిన వారికి పేస్లిప్పులు ఇవ్వడం లేదన్నారు. వినతిపత్రం అందించిన తర్వాత కలెక్టరేట్ ముందు ఆందోళన చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు అనంతుల యల్లయ్య, కొండేటి ఉపేందర్, సునీల్, అభిమళ్ల వెంకన్న, రేణుక,, సునీత, లక్ష్మి, జానమ్మ, వినోద, మైసమ్మ, యల్లమ్మ, లలిత, వెంకటమ్మ, గుర్వమ్మ, చినయల్లమ్మ, గుద్దేటి వెంకటమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

'రైతు భరోసా'ను అమలు చేయాలి



మాట్లాడుతున్న కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి: వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతుల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసాను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఉద్యోగస్తుల భవనంలో నిర్వహించిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతుల సన్నాహక సమావేశంలోనాయన పాల్గొని మాట్లాడారు. రైతులకు అందించే విత్తనాలను సొసైటీల్లో అందుబాటులో ఉంచాలన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగా ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. అర్హత కలిగిన కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు ఇల్లు నిర్మాణానికి చొరవ చూపాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, మండల కార్యదర్శులు కడియం కుమార్, కల్లేపల్లి భాస్కర్, నాయకులు దేవరాజు, ముత్తయ్య, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకయ్య, సావిత్ర, శైలజ, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నాగారం : మామిడిపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



అర్వపల్లి : అడ్మిషన్ తీసుకుంటున్న ఎంఈఓ



రాఘవపురం: బడిబాటలో పాల్గొన్న టీచర్లు

తిరుమలగిరి : బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జలాల్‌పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.అశోక్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రాఘవపురం గ్రామ పంచాయతీలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమ, రమేష్, రవి, హుస్సేన్, వెంకటయ్య, జీఆర్‌పి సోమేశ్వర్, అంగన్‌వాడీ టీచర్ అమృత పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

అర్వపల్లి: తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఎంఈఓ బాలునాయక్ కోరారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం జాజిరెడ్డిగూడెంలో జెడ్పీహెచ్‌ఎస్, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చేరే పిల్లల అడ్మిషన్లు తీసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, ఇందిర, యోగాచార్య డాక్టర్ పగిళ్ల సైదులు, లింగస్వామి, సంపత్‌కుమార్, సుగుణ, మంజుల పాల్గొన్నారు.

మామిడిపల్లిలో..

నాగారం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని హెచ్‌ఎం ఎస్.డీ మక్సూద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన గుణాత్మక విద్య అందుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల్లోనే చేర్పించాలని కోరారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవా, నాగు, కె.సత్యనారాయణరెడ్డి, కె.సుధాకర్,అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

అధ్వానంగా లింకురోడ్లు

- గుంతలమయంగా రహదారులు
- ఇబ్బందులు పడుతున్నామని వాహనదారుల ఆవేదన
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



వట్టిఖమ్మపహాడ్-వాల్యతండాల మధ్య కంకరతేలిన రోడ్డు

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలోని గ్రామాలకు ఏర్పాటు చేసిన లింకు రోడ్లు అధ్వానంగా మారాయి. రహదారులపై బీటీ మాయమై కంకరతేలి, గుంతలు ఏర్పడడంతో ప్రమాదకరంగా మారాయి. దీంతో వాహనదారులు నిత్యం ప్రమదాల బారిన పడుతున్నామని ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడెక్కడంటే..

మండలంలోని వట్టిఖమ్మపహాడ్-వాల్యతండా, పాశ్యానాయక్ తండా, పిల్లలజెగ్గుతండా, అక్కలదేవిగూడెం- పాశ్యానాయక్ తండా, బి.చందుపట్ల-తిమ్మాపురం, భీమ్లాతండా-చందుపట్ల, చివ్వెంల-పాండ్యానాయక్‌తండా, లక్ష్మణ్‌నాయక్‌తండా-పులితండాల మధ్య రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి.

భారీ వాహనాల రాకపోకలతో..

ఐదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఈ రహదారులపై భారీ వాహనాల రాకపోకలు, వర్షాలకు రోడ్లు అక్కడక్కడా దెబ్బతినడంతో గుంతలు ఏర్పడ్డాయి. రాత్రివేళలో వాహనదారులకు గుంతలు కనిపించక, ప్రమాదాల పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇటీవల రోడ్డుకు అటుఇటుగా తవ్వి రైతులు పొలాలలకు పైపులైన్ వేసుకోవడంతో వాహనదారుల ఇక్కట్లు మరింత ఎక్కువయ్యాయి. రోడ్లకు మరమ్మతులు చేయించాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ, అక్కడక్కడ మట్టి వేయిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేపట్టి, మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయించాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

మండలంలోని వివిధ గ్రామాల మూలమలుపుల సూచిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రోడ్లపై గుంతలు కన్పించక, సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ఏదో ఒక చోట ప్రమదాలు జరుగుతున్నాయి. అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరించాలి.

– ధరావతు నరేష్, వాల్యతండా

మరమ్మతులు చేపట్టాలి

వట్టిఖమ్మంపహాడ్ గ్రామం నుంచి వాల్యతండా వరకు ఉన్న బీటీ రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో, ప్రమదాలు జరుగుతున్నాయి. అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. ప్రజాప్రతినిధులు దృష్టిపెట్టి రోడ్డుకు మరమ్మతులు చేయించాలి.

– కొండ వెంకన్న, వట్టిఖమ్మంపహాడ్

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తిమ్మాపురంలో గురువులతో పూర్వ విద్యార్థులు

అర్వపల్లి: మండల పరిధిలోని తిమ్మాపురం జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన 2001-02 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 22 ఏళ్ల తర్వాత కలుసుకోగా ప్రతి ఒక్కరూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ప్రస్తుత జీవన విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆటా, పాటలతో రోజంతా సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన నాటి గురువులను ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారమందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గురువులు దుబ్బాక నర్సింహారెడ్డి, రమాదేవి, మహ్మద్‌అలీ, బాబు, విద్యాసాగర్, సోమయ్య, పూర్వ విద్యార్థులు నున్న యాదగిరి, జాల రవి, గుగులోతు శ్రీను, బూక్యా నర్సింహ, వజ్జె శేఖర్, సాహెబ్‌హుస్సేన్ శ్రీలత, స్వరూప, రేణుక, శోభ, హరికృష్ణ యాదగిరి, మల్లేష్, సునిత, యాదయ్య, యుగేంధర్‌రెడ్డి, వేణు, నాగమణి, సంధ్యారాణి, నాగదేవత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌పై తప్పుడు ప్రచారం సరికాదు

నూతనకల్లు : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌పై కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియాలో చేస్తున్న తప్పుడు ప్రచారాలను వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బొల్లెదు నాగయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇసుక తరలిస్తున్నారని ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీఓ ప్రకారం యాదాద్రి థర్మల్ ప్లాంట్ తరలిస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు చురుకంటి చంద్రారెడ్డి, సోమయ్య, ఇరుగు కిరణ్, బాణాల మల్లారెడ్డి, లక్ష్మయ్య, వంతం వీరయ్య, శ్రీరాములు, భిక్షం పాల్గొన్నారు.

అసత్య ఆరోపణలు మానుకోవాలి

మద్దిరాల : ఎమ్మెల్యే మందుల సామేల్ పై పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు సుల్తాన్ నరేష్ హితవు పలికారు. సోమవారం మండల కేంద్రంలో వారు వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో నాయకులు నెల్లుట్ల సుబ్బు, జగదీష్, మనోజ్, అనిల్ పాల్గొన్నారు.



నూతనకల్లు : మాట్లాతున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డికి సన్మానం



ఎంపీని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



హైదరాబాద్‌లో ఎంపీతో కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి: భువనగిరి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన కిరణ్‌కుమార్‌రెడ్డిని సోమవారం మోత్కూరులో అర్వపల్లికి చెందిన యూత్‌కాంగ్రెస్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్ కలిసి సన్మానించారు. అర్వపల్లికి రావాలని ఈ సందర్భంగా ఎంపీని ఆహ్వానించినట్లు చెప్పారు. ఎంపీని కలిసిన వారిలో మాజీ ఉపసర్పంచ్ పులిచర్ల ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు బింగి శ్రీకాంత్, నాయకులు సాయిని మనోహర్, మేడి సంపత్ ఉన్నారు.

ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి : భువనగిరి పార్లమెంట్‌కు ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు సంకెపల్లి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి, మైనార్టీ వక్ఫ్‌బోర్డ్ మాజీ సభ్యుడు మహ్మద్ ఖలీం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని శాలువాతో ఘనంగా సన్మానించారు.

అనంతారంలో వైభవంగా గంగమ్మ జాతర



అనంతారంలో గంగమ్మ తల్లిని ఊరేగిస్తున్న భక్తులు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామంలో యాదవులు నూతనంగా గంగమ్మ దేవాలయం నిర్మించారు. సోమవారం యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా యాదవులు గ్రామంలో బేరీలు, డప్పు చప్పుళ్లతో అమ్మవారిని గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ఈసందర్భంగా గంగమ్మ తల్లిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాటపోతేళ్లు బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గొర్ల అంజయ్య, ఉప్పునూతల సైదులు, గట్టిగొర్ల మల్సూర్, మున్సిపల్ కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, వీరమల్లు పాల్గొన్నారు.

సంజీవరెడ్డి మృతి విప్లవ ఉద్యమానికి తీరనిలోటు



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : బూరెడ్డి సంజీవరెడ్డి మరణం విప్లవ ఉద్యమానికి తీరని లోటని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు బూరెడ్డి సంజీవరెడ్డి పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం గ్రామంలో ఆయన సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సంజీవరెడ్డి రామన్నగూడెం గ్రామంలో విప్లవ రాజకీయాలను ఎంపిక చేసుకొని తన చివరి శ్వాస వదిలే వరకు నిలబడిన గొప్ప మనిషిని అన్నారు. ఉన్నత కుటుంబంలో జన్మించినా పేదల పక్షాన పనిచేశాడని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సబ్ డివిజన్ నాయకులు కొండేటి సంజీవరెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు సింహాద్రి, పిడమర్తి భరత్, పార్టీ గ్రామ కార్యదర్శి వీరారెడ్డి, సోమారపు పిచ్చయ్య, అయితగోని సైదులు, మాచిరెడ్డి, బత్తుల పిచ్చయ్య, వీరయ్య పాల్గొన్నారు.

రజక సంఘం నూతనకల్లు కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

నూతనకల్లు : నూతనకల్లు గ్రామ రజక సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం స్థానికంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా వీరమల్ల శ్రీను, ప్రధానకార్యదర్శిగా నెల్లుట్ల మహేష్, ఉపాధ్యక్షుడిగా వీరమల్ల హుస్సేన్‌తో పాటు మరి కొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చెత్త డంపింగ్ యార్డులుగా.. ఎస్సారెస్పీ కాలువలు

అర్వపల్లి: ఎస్సారెస్పీ రెండోదశ పరిధిలోని మెయిన్ డిస్ట్రిబ్యూటరీలు, మైనర్, సబ్‌మైనర్ కాలువలు చెత్తడంపింగ్ యార్డులుగా మారాయి. దుకాణాలు, హోటళ్లు, మాంసం దుకాణాల వ్యర్థాలను, ఇళ్లలోని చెత్తను కాలువల్లో పారబోస్తున్నారు. ప్రతి గ్రామంలో చెత్తసేకరణ ట్రాక్టర్లు ఉన్నా అందులో వేయకుండా సాగునీటి కాలువల్లో పడవేస్తున్నారు. దీంతో జాజిరెడ్డిగూడెం మండలంలోని అర్వపల్లి, సీతారాంపురం, పర్సాయపల్లి, కాసర్లపహాడ్, రామన్నగూడెం, తిమ్మాపురం, అడివెంల తదితర ప్రాంతాల్లోని ఎస్సారెస్పీ కాలువలు చెత్తడంపింగ్ యార్డులుగా దర్శనమిస్తున్నాయి.



అర్వపల్లి శివారులోని ఎస్సారెస్పీ కాల్వలో వ్యర్థాలు



సీతారాంపురం సమీపంలో..



తిమ్మాపురం క్రాస్‌రోడ్డు వద్ద..



పర్సాయపల్లి సమీపాన..